# ఫిబ్రవరి 26, 27న తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలు

## గణేష్ పాన్ బ్రోకర్ లైసెన్స్ రద్దు చేసి షాప్ సీజ్ చేయాలి: సిపిఎం డిమాండ్

### ఆర్డీవో కార్యాలయం ఎదుట సీపీఎం నిరసన

### ఆర్డీవో వెంకన్నకు వినతిపత్రం అందజేత






తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 24: స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఓం గణేష్ పాన్ బ్రోకర్ మార్వాడి వడ్డీ వ్యాపారి షాపును తక్షణమే సీజ్ చేసి, లైసెన్స్ రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అవినీతి నిరోధక శాఖ (సీబీసీఐడీ)తో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.మంగళవారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ రైతులను అవమానపరిచిన ఓం గణేష్ పాన్ బ్రోకర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని పాన్ బ్రోకర్స్ షాపులపై సమగ్ర తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీవో వెంకన్నకు వినతిపత్రం అందజేశారు.నిరసన కార్యక్రమానికి సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాపర్తి రాజు మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ అవసరాల కోసం పాన్ బ్రోకర్లను ఆశ్రయిస్తే వారి అవసరాలను ఆసరాగా చేసుకుని మూడు శాతం నుంచి ఆరు శాతం వరకు అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.వడ్డీ చెల్లింపులో ఆలస్యం జరిగితే బంగారం స్వాధీనం చేసుకోవడం వంటి అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.ఇటీవల చిల్పూర్ మండలం కృష్ణాజిగూడెం గ్రామానికి చెందిన ఓ రైతు అప్పు మొత్తం చెల్లించి బంగారం తీసుకెళ్లేందుకు వెళ్లగా, గడువు దాటిందని రెట్టింపు వడ్డీ డిమాండ్ చేసి, దురుసుగా ప్రవర్తించిన ఘటన పత్రికలు మరియు సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చిందని తెలిపారు.సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన తప్పుబట్టారు.నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం చేస్తూ కోట్ల రూపాయల అక్రమ సంపాదన కూడబెట్టుకుంటున్న వారిపై సీబీసీఐడీ ద్వారా విచారణ చేపట్టాలని, బాధితులకు బంగారం తిరిగి ఇవ్వాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిలుముల్ల భాస్కర్, మంద మహేందర్, ఇప్పగూడెం ఉపసర్పంచ్ లింగన బోయిన రాజు, బి. యాకన్న, రాథోడ్ బి. ఆర్య తదితరులు పాల్గొన్నారు.

## తమ్మడపల్లి(జి)లో 25 కేవిఏ అదనపు విద్యుత్ నియంత్రిక ప్రారంభం



తెలుగు గళం న్యూస్ జఫర్ఘడ్ ఫిబ్రవరి 24: మండల పరిధిలోని తమ్మడపల్లి(జి) గ్రామంలో రైతు చాడ నరేందర్ రెడ్డి వ్యవసాయ భూమి సమీపంలో 25 కేవిఏ సామర్థ్యం కలిగిన అదనపు విద్యుత్ నియంత్రికను ఏఈ (ఇంచార్జ్) ఆపరేషన్ జాఫర్గడ్ పగిడిముంతల శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ దేవులపల్లి వరుణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఈ శంకర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన వ్యవసాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓవర్లోడ్ అవుతున్న విద్యుత్ నియంత్రికలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.తమ్మడపల్లి(జి)లో ఏర్పాటు చేసిన ఈ 25 కేవిఏ అదనపు నియంత్రిక ద్వారా నలుగురు రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా లభిస్తుందని పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు సరఫరాకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఎదురైనప్పటికీ వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైన్‌మెన్ జి. కుమార్, వి. ప్రభాకర్, గుత్తేదార్ హరీష్, అన్మ్యాండ్ వర్కర్ సాయి తదితరులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పుట్టెంట్రుకలు కార్యక్రమంలో పాల్గొన్న

### మంగాపురం గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్



తల్లాడ గళం న్యూస్. 24.2.2026: మంగాపురం గ్రామంలో పరుచూరి సతీష్ ఉమా దంపతుల కుమారుడు జస్విక్ కృష్ణ కీ పుట్టి వెంట్రుకలు వేడుకల్లో పాల్గొన్న మంగాపురం గ్రామ సర్పంచ్ దుగ్గుదేవర నాగ నరసింహారావు ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి చింటు పాల్గొని ఆ చిన్నారి ని ఆశీర్వదించడం జరిగింది. వారితో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



తెలుగు గళం న్యూస్ జనగామ ఫిబ్రవరి 24: తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా మూడవ మహాసభలు ఈ నెల 26, 27 తేదీలలో పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ తెలిపారు.మహాసభల కరపత్రాన్ని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఆవిష్కరించారు.జిల్లా ఉపాధ్యక్షుడు మంగ భీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ విధానాలపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేశారు. రైతుల ఆదాయం, దిగుమతులు--ఎగుమతులు, కనీస మద్దతు ధర, సబ్సిడీలు, మార్కెట్ వ్యవస్థ వంటి అంశాలలో సరైన రక్షణ కల్పించడం లేదని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక, వాణిజ్య విధానాలు రైతులకు నష్టదాయకమయ్యే ప్రమాదం ఉందన్నారు. అమెరికా వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా వ్యవసాయ దిగుమతులు పెరిగితే దేశీయ రైతులు పోటీ పడలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులు, డీజిల్, వ్యవసాయ పరికరాల ఖర్చులు పెరగడం వల్ల సాగు వ్యయం అధికమవుతోందన్నారు.ఎంఎస్పికు చట్టబద్ధ హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ ప్రభావం పెరుగుతోందని విమర్శించారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ విధానాలను ప్రశ్నించారు.రాష్ట్ర స్థాయిలో కూడా రైతులకు పూర్తి రక్షణ లభించడం లేదని పేర్కొన్నారు. పంటల ధరలు స్థిరంగా లేకపోవడం, మార్కెట్ యార్డుల్లో మౌలిక సదుపాయాల లోపం, పంటల కొనుగోలులో ఆలస్యం, పంట నష్టపరిహారం తగిన స్థాయిలో లేకపోవడం వంటి సమస్యలను ప్రస్తావించారు. బోనస్, సబ్సిడీల విషయంలో రాష్ట్రాలు కేంద్రంపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.దిగుమతి సుంకాలు తగ్గించడం వల్ల దేశీయ ఉత్పత్తులకు నష్టం కలుగుతోందని, వ్యవసాయ ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం వల్ల చిన్న రైతులు అప్పుల బారిన పడుతున్నారని విమర్శించారు. కేంద్ర ఆర్థిక విధానాలపై స్పష్టత ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ను కోరారు.రైతు సంఘం ప్రధాన డిమాండ్లలో ఎంఎస్పి కు చట్టబద్ధ హామీ, వ్యవసాయ దిగుమతుల నియంత్రణ, రైతు రుణమాఫీ, సబ్సిడీల పెంపు, మార్కెట్ వ్యవస్థ బలోపేతం, చిన్న రైతులకు ప్రత్యేక రక్షణ కల్పించడం వంటి అంశాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు ఉర్సుల కుమార్, నర్సింహులు, సోనబోయిన యాదగిరి, చెవ్వ సత్తయ్య, చౌడబోయిన రాములు, సోనబోయిన కిష్టయ్య, మర్తాల భాస్కర్, గూగులోతు హట్యా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల గొంతుకనవుతా

### - 3వ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి



తెలుగు గళం న్యూస్ జనగామ, ఫిబ్రవరి 24: జనగామ మున్సిపాలిటీలో పనిచేస్తున్న శానిటేషన్ డ్రైవర్లు మరియు ఇతర కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తానని 3వ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి హామీ ఇచ్చారు. మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో మున్సిపల్ కార్మికులు కౌన్సిలర్ జ్యోతిని శాలువాతో సత్కరించి, తమ సమస్యలను వినిపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జ్యోతి మాట్లాడుతూ జనగామ పట్టణం రోజురోజుకూ విస్తరిస్తూ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ కార్మికుల సంఖ్య కూడా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. పెరిగిన అవసరాలకు అనుగుణంగా సిబ్బందిని నియమించకపోవడం వల్ల పరిశుభ్రత సమస్యలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.గత పాలకులు సిబ్బంది పెంపు విషయంలో నిర్లక్ష్యం వహించారని, ఇకనైనా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని శానిటేషన్ మరియు ఇతర విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.మున్సిపల్ కార్మికులు మౌలిక వసతుల లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్న ఆమె, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, మహిళా కార్మికులకు సామాజిక భద్రత వంటి అంశాల అమలు కోసం మున్సిపల్ సమావేశాల్లో గొంతుక అవుతానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, మున్సిపల్ యూనియన్ నాయకులు పెద్దగళ్ల సుధాకర్, మసి రాజు, బోట్ల నాగరాజు, ఎల్లేష్, కృష్ణ, తిరుమల, లక్ష్మణ్ రాజు, రవి, దేవేంద్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్పిడిసిఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి

### కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ దర్శనం

#### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘన స్వాగతం-ఆలయ అభివృద్ధిపై చర్చ





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ ఎన్పిడిసిఎల్) సీఎండీ వరుణ్ రెడ్డి కొడవటంచలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సీఎండీ కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.ఆలయానికి చేరుకున్న వరుణ్ రెడ్డి ని ఆలయ చైర్మన్ సంపత్ రావు, ఈఓ మహేష్ ఆలయ అర్చకులు సంప్రదాయ పూర్వకంగా స్వాగతించారు.అనంతరం వేదమంత్రాల నడుమ ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించగా సీఎండీ స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు.ఆలయ ప్రాంగణంలో భక్తులతో స్వల్పంగా ముచ్చటించిన ఆయన, ప్రాంత ప్రజలకు శాంతి, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి,భక్తులకు సౌకర్యాల విస్తరణ, విద్యుత్ సరఫరా మెరుగుదల వంటి అంశాలపై స్థానిక ప్రతినిధులతో చర్చ జరిగినట్లు తెలిసింది.ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తుల రాకపోకలకు సౌలభ్యం కల్పించే ఏర్పాట్లను అధికారులు వివరించారు. ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ ఆలయం మరింత అభివృద్ధి చెందాలని సీఎండీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంపత్ రావు, ఈఓ మహేష్, ఆలయ సిబ్బంది,ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తి, గౌరవ వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు





తెలుగు గళం న్యూస్ అయినవోలు/ఫిబ్రవరి 24: హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామ 11వ వార్డు సభ్యులు బరిగెల స్వామి తండ్రి,కొమ్మాలు మరణించగా వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయం అందించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం పున్నేలు నుంచి పంథిని రైతుల కోసం రోడ్డు పనులు జరుగుతుండగా స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేష్ గౌడ్, జేబీఎం జిల్లా చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాయపురం సాంబయ్య, బండి మహేందర్, మండల యూత్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, యాకర సాంబయ్య, సమ్మెట రాజు, చిర్ర శ్రీనివాస్, మేకల సుధాకర్, బరిగెల ప్రసాద్, మేకల ప్రశాంత్, గద్దెల సుధాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పలిమేల మండల కేంద్రంలో ఘనంగా దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

### - స్వీట్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి పలిమేల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.వేడుకల సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవలో దుద్దిళ్ల శ్రీనుబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు.పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోందని పేర్కొన్నారు.కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న, మాజీ సర్పంచ్ కుమ్మరి మల్లయ్య, మాజీ సర్పంచ్ గుండెబోయిన వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ రాజలింగు, జనగామ లక్ష్మయ్య, మందుల తిరుపతి, బాడిష సారయ్య, ఎర్రవెల్లి వసంతరావు, చెన్నూరి వెంకటస్వామి, కమల శ్రీనివాస్, బండారి మధు, వేములవాడ మహేష్, బౌత్ రామచంద్రం, యూత్ నాయకులు మోతే ఉమేష్, కలుగురి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.పార్టీ పట్ల నిబద్ధతతో ప్రజల మధ్య సేవాభావంతో పనిచేయాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

